RNI NO : TELTEL/2023/88524

మెదక్ దినపత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 290
మంగళవారం, అక్టోబర్ 06, 2026 , పేజీలు - 4 వెల : 2/-

మంచిమాట

అకారణంగా ఒక వ్యక్తి నీ మీద ప్రేమ చూపుతున్నాడంటే- అతను నిన్ను మోసం చేసి ఉంటాడు లేదా మోసం చేసేందుకు ప్రయత్నిస్తూ ఉండి ఉంటాడు.

బోగస్ ఫారం-7లపై చర్యలు తీసుకోండి

కొన్నిచోట్ల భారీగా బోగస్ ఫారం-7 ఇచ్చినట్లు సమాచారం.



■ అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించేందుకు ఫారం-7ని దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ సీఈఓ సుదర్శన్ రెడ్డి అధికారులకు జారీ చేశారు.

హైదరాబాద్:
బోగస్ ఫారం-7లపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ సీఈవో సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు సీఈవో ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన ఓట్ల తొలగింపు కోసం కొన్నిచోట్ల భారీగా బోగస్ ఫారం-7 ఇచ్చినట్లు సమాచారం. తప్పుడు ఫారాలు సమర్పిస్తే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సీఈవో కాంగ్రెస్ ఎన్నికల విభాగం ఫిర్యాదుసర్‌లో భాగంగా తెలంగాణలో అనేక ప్రాంతాల్లో ఎవరి పేర్లు తొలగించాలో పేర్కొంటూ ప్రింటెడ్ ఫారం-7 పత్రాలు లభించాయి. హైదరాబాద్ పరిధిలోని ముషీరాబాద్ నియోజకవర్గంలోని పోలింగ్ బూత్ పరిధిలో పత్రాలు లభించాయని సుదర్శన్?రెడ్డికి కాంగ్రెస్? పార్టీ ఎన్నికల విభాగం నేతలు ఫిర్యాదు చేశారు.హైదరాబాద్ బహదూర్?పుర నియోజకవర్గంలో ప్రింటెడ్ పారం-7 పత్రాలు శుక్రవారం దర్శనమిచ్చాయి. తాజాగా శనివారం గోషామహల్ నియోజకవర్గంలోనూ లభించాయి. దీంతో అసలు ఈ పత్రాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి. ఎవరు వీటిని ప్రింట్? చేస్తున్నారు. బీఎల్?వోలకు ఎవరు ఇస్తున్నారు. ఎవరైనా ప్రణాళిక ప్రకారం చేస్తున్నారా అనే అనుమానం రాజకీయ పార్టీల్లో నెలకొంది.ఫారం-6ను వినియోగించి కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. అదే ఫారం-8 ను వినియోగించి అడ్రస్?లో మార్పులు, పేర్లలో తప్పులను సరిచేసుకొనే అవకాశం ఉంది. అయితే ఫలానా వ్యక్తి ఓటును తొలగించాలని దరఖాస్తు చేసుకోవాంటే ఫారం-7ను వినియోగించుకోవాల్సి ఉంటుంది. సంబంధిత ఓటరుపై అనుమానం కలిగినా, అది నకిలీ ఓటు లేదా డూప్లికేట్? ఓటు అని సందేహం కలిగినా, సంబంధిత ఓటరు మృతి చెందినా, వ్యక్తులు సంబంధిత చిరునామాలో లేకపోయినా ఇలా అనేక కారణాలతో ఫారం-7 ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.

ఫామ్-6 మార్పులు.. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై రాహుల్ గాంధీ ఆరోపణలు.



కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ఉపయోగించే ఫామ్-6లో మార్పులను జ్ఞానేశ్ కుమార్ చట్టవిరుద్ధంగా, బీజేపీకి అనుకూలంగా ఏకపక్షంగా చేశారని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేయడంతో రాహుల్ గాంధీ స్పందించారు.ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించిన ఫామ్-6లో చేసిన మార్పులను సుప్రీంకోర్టు ఆమోదించలేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. 'మార్చిన ఫామ్-6లో ఏదీ మేం ఆమోదించలేదు. ఎవరు మార్చారో రికార్డులు వచ్చిన తర్వాత చూడాలనుకుంటున్నాం' అని సీజేఐ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో ఫామ్-6ను ఎవరి అనుమతితో మార్చారో తెలుసుకునేందుకు సంబంధిత రికార్డులను కోర్టు కోరిందిసుప్రీంకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో రాహుల్ గాంధీ సోషల్ మీడియా గా జ్ఞానేశ్ కుమార్‌పై విమర్శలు చేశారు.

ఫ్యూచర్ సిటీలో విదేశీ వర్సిటీల క్యాంపస్‌లు.. ప్రత్యేక పాలసీకి తెలంగాణ సర్కార్ ప్లాన్



హైదరాబాద్ :తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోంది. ఫ్యూచర్ సిటీలో ప్రముఖ విదేశీ యూనివర్సిటీల క్యాంపస్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక పాలసీ రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. తెలంగాణను అంతర్జాతీయ విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు వేగవంతం చేయాలని సూచించారు.ఇప్పటికే యూనివర్సిటీ ఆఫ్ లండన్, యూనివర్సిటీ ఆఫ్ బర్మింగ్‌హామ్‌తో పాటు మరో నాలుగు అంతర్జాతీయ యూనివర్సిటీలు ఫ్యూచర్ సిటీలో క్యాంపస్‌లు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపినట్లు అధికారులు సీఎస్‌కు తెలిపారు.విదేశీ వర్సిటీలను ఆహ్వానించడం, అవసరమైన మౌలిక వసతులు కల్పించడం, పెట్టుబడులకు అవకాశం కల్పించడం, అనుమతులు సులభతరం చేయడం, విద్యా కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలను పాలసీలో చేర్చాలని సంజయ్ జాజు సూచించారు. తెలంగాణ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.ప్రతిపాదిత వర్సిటీల ప్రతినిధులతో చర్చలు జరిపి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణను అంతర్జాతీయ విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు వేగవంతం చేయాలని సూచించారు.ఇప్పటికే యూనివర్సిటీ ఆఫ్ లండన్, యూనివర్సిటీ ఆఫ్ బర్మింగ్‌హామ్‌తో పాటు మరో నాలుగు అంతర్జాతీయ యూనివర్సిటీలు ఫ్యూచర్ సిటీలో క్యాంపస్‌లు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపినట్లు అధికారులు సీఎస్‌కు తెలిపారు.విదేశీ వర్సిటీలను ఆహ్వానించడం, అవసరమైన మౌలిక వసతులు కల్పించడం, పెట్టుబడులకు అవకాశం కల్పించడం, అనుమతులు సులభతరం చేయడం, విద్యా కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలను పాలసీలో చేర్చాలని సంజయ్ జాజు సూచించారు. తెలంగాణ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.ప్రతిపాదిత వర్సిటీల ప్రతినిధులతో చర్చలు జరిపి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ నాటికి ఈ ప్రణాళిక సిద్ధంగా ఉండాలని సూచించారు.ఇదే సమావేశం లో రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తున్న 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్'పైనా సమీక్షించారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో దశలవారీగా ఈ ఏంది. 2027 డిసెంబర్ నాటికి 67 పాఠశాలలను పూర్తి చేయాలని, 2028 జూన్ నాటికి ఈ సంఖ్యను 87కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ద్వారా సురక్షిత తాగునీరు

వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరులో 'జల జీవన్ మిషన్ 2.0



రాయలసీమకు: గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేసి జలహారతి ఇచ్చే బాధ్యత తమదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తి చేస్తామని, ప్రధాని మోదీతో ఆ ప్రాజెక్టును ప్రారంభిస్తామని చెప్పారు. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరులో 'జల జీవన్ మిషన్ 2.0-అమరజీవి జలధార' పథకానికి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పైలాన్‌ను ఆవిష్కరించారు. అనం తరం చంద్రబాబు మాట్లాడారు. 200 టీఎంసీలు సముద్రంలోకి పో యాయి : "గోదావరి-కావేరి నదుల అనుసంధానం నా కోరిక. కరవు పరిస్థితుల్లో 200 టీఎంసీలు సముద్రంలోకి పోయాయి. గోదావరి-కావేరి అనుసంధానమైతే రాయలసీమకు నీటి సమస్య ఉండదు. రానున్న రెండేళ్లలో రూ.30వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు తాగునీరు ఇస్తాం. గత ప్రభుత్వ విధ్వంసానికి పల్లెలు కన్నీళ్లు పెట్టుకున్నాయి. వైఎస్సార్సీపీ హయాంలో రోడ్లు గుంతలమయం అయ్యాయి. పాలనలో పవన్‌కల్యాణ్ తనదైన ముద్ర వేస్తున్నారు. కరవు పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు ప్రణాళికలు రచించాం. రాయలసీమ దశ, దిశ మార్చిన ప్రభుత్వం ఎన్డీయే. ఈ ప్రాంతానికి రెండేళ్లలో రూ.24 వేల కోట్లు ఖర్చు చేశాం. వైఎస్సార్సీపీ హయాంలో రాయలసీమకు కేవలం రూ.2,500 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.

తెలంగాణలో 'సర్' పేరుతో 90 లక్షల ఓట్లు తీసేశారు

■ 'సర్' ప్రక్రియ అవకతవకలపై నిరంతర కార్యక్రమాలు..
■ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి..



ఢిల్లీ, అక్టోబరు 5 : తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పేరుతో 90 లక్షల ఓట్లు తీసేశారని కాంగ్రెస్ తెలంగాణ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. తెలంగాణలో ఉన్న ప్రజాసంఘాలు, ఎన్జీవోలు, కుల సంఘాలకు, ఓట్లు గల్లంతైన వారి ఓట్లను పరిరక్షించుకునే విధంగా లేఖ రాస్తామని తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ అధ్యక్షతన (సోమవారం) ఢిల్లీలో కీలక సమావేశం జరిగిందని చెప్పుకొచ్చారు.ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించామని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో 'సర్' ప్రక్రియ అవకతవకలపై చర్చించామని తెలిపారు. రానున్న రెండు నెలల పాటు నిరంతర కార్యక్రమాలు నిర్వహించాలని చర్చించామని అన్నారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ధర్నాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఒత్తిడితోనే ఎన్నికల కమిషనర్ ఇలా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.వెంటనే కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండాలని రాహుల్ గాంధీ చెప్పారని అన్నారు. ఈ నెల 6,7వ తేదీల్లో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు టీపీసీసీ ఆధ్వర్యంలో ధర్నాలు, ర్యాలీలు నిర్వహిస్తామని వెల్లడించారు.

రామప్పను కాపాడేందుకు? పెద్దఎత్తున ఉద్యమిస్తాం



హైదరాబాద్, అక్టోబరు 5 :
సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు దోచుకోవడం అయిపోయిందని.. ఇప్పుడు భూముల లోపల ఉన్న సంపద దోచుకొని, వారసత్వ కట్టడాలను కూల్చడానికి రేవంత్ సర్కార్ కుట్రలు పన్నుతుందని ధ్వజమత్తారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ పోస్టు పెట్టారు.రామప్ప దేవాలయానికి అతి సమీపంలో ఓపెన్ కాస్ట్ బొగ్గు గని ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడం దారుణమని కేటీఆర్ మండిపడ్డారు. మీటర్ల కొద్ది లోతులో తవ్వకాలు, బ్లాస్టింగ్స్ చేయడం వల్ల తెలంగాణ శిల్పకళకు ప్రతిరూపం, యునెస్కో ద్వారా ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి, రామప్ప చెరువుకు తీవ్ర ముప్పు వాటిల్లనుందని హెచ్చరించారు. వారసత్వ సంపదను ధ్వంసం చేసే ఈ కుట్రలను బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. ప్రఖ్యాత రామప్ప దేవాలయానికి హాని చేసే ఓపెన్ కాస్ట్ బొగ్గు గని ప్రతిపాదనను వెంటనే వెనక్కి తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కేటీఆర్ హెచ్చరించారు.

ఓటర్ల జాబితా సవరణపై ప్రతిపక్షాల విమర్శలు

హైదరాబాద్: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియపై ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. ఇది బీజేపీ చేస్తున్న కార్యక్రమం కాదని, భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) చేపట్టిన ప్రక్రియ అని స్పష్టం చేశారు. దొంగ ఓట్లు, చనిపోయిన వారి ఓట్లను జాబితా నుంచి తొలగించడమే దీని ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, "ఈ ప్రక్రియను బీజేపీ ప్రవేశపెట్టలేదు, ఇది ఎన్నికల సంఘం చేపట్టిన ప్రక్రియ అని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, ఇతర నేతలు తెలుసుకోవాలి. కాంగ్రెస్ హయాంలో కూడా ఇది జరిగింది. అప్పుడు వ్యతిరేకించని వారు ఇప్పుడు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?" అని ప్రశ్నించారు. కేరళలో ఎస్ఐఆర్ తర్వాత కాంగ్రెస్ గెలిచినా, దానికి వారి వద్ద సమాధానం లేదని ఎద్దేవా చేశారు."కాంగ్రెస్ లేదా ఇండియా కూటమి ఎన్నికల్లో ఓడిపోయినప్పుడల్లా ఈసీపై లేదా ఈవీఎంలపై నిందలు వేయడం అలవాటుగా మారింది. గత 12 ఏళ్లుగా బీజేపీ అధికారంలో



ఉండటంతో ఓవైసీ, కాంగ్రెస్ పార్టీలు విరక్తితో ఉన్నాయి. అందుకే ఎస్ఐఆర్ గురించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయి" అని రావు ఆరోపించారు. పేర్లను తొలగించడం, వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన వారి ఓట్లను అక్కడికి మార్చడమే ఎస్ఐ ఆర్ ఉద్దేశమని ఆయన వివరించారు.కాగా, ఈ ప్రక్రియ ద్వారా ఓటర్లను ఉద్దేశపూర్వకంగా , ఇది బీజేపీకి లబ్ధి చేకూర్చేందుకేనని ఆరోపిస్తూ ప్రతిపక్షాలు ఆదివారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద, దేశంలోని పలు ప్రాంతాల్లో

సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ కవిత ఆందోళన



హైదరాబాద్, అక్టోబర్ 5:
సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ తెలంగాణ రక్షణ సేన ఆందోళనకు దిగింది. (సోమవారం) పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో.. నగరంలోని సింగరేణి భవన్ ముట్టడికి యత్నించారు. సింగరేణి లాభాల్లో కార్మికులకు 35% వాటా చెల్లించాలని, మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కార్మికులందరినీ అన్ ఫిట్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. నెలకు 2 సార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలని, మారుపేర్లు (అలియాస్ నేమ్స్) కార్మికుల సమస్య పరిష్కరించాలని పట్టుబట్టారు.మరిన్ని డిమాండ్లు. జూనియర్ అసిస్టెంట్ ఖాళీలను భర్తీ చేయాలి విజిలెన్స్ పేరుతో ఆపిన డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వాలి ప్రతి కార్మికుడికి సొంత ఇంటి పథకం కోసం 2 గుంటల భూమి ఇవ్వాలి సింగరేణికి కొత్త బొగ్గు బ్లాకులు కేటాయించాలి సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలి కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ సిఫార్సుల మేరకు జీతాలు ఇవ్వాలి ప్రభుత్వం సింగరేణికి బాకీ పడిన రూ.62 వేల కోట్లు వెంటనే చెల్లించాలి

రుద్రారం సిద్ధి వినాయక ఆలయ హుండీ లెక్కింపు
రూ.36.28 లక్షల ఆదాయం

పటాన్‌చెరు, అక్టోబర్ 05
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన రుద్రారం గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక దేవాలయంలో సోమవారం హుండీ లెక్కింపు చేపట్టారు. గణేష్ నవరాత్రుల ముగింపు తదనంతరం గత 102 రోజులుగా భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా మొత్తం రూ. 36,28,312 (ముప్పై ఆరు లక్షల ఇరవై ఎనిమిది వేల మూడు వందల పన్నెండు రూపాయలు) ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారిణి లావణ్య వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు పర్యవేక్షణలో ఆలయ ప్రాంగణంలో పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాల నిఘా నడుమ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 250 మందికి పైగా శివసత్తులు, సేవకులు, భక్తులు పాల్గొని నగదును





లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో లావణ్య మాట్లాడుతూ.. గతంతో పోలిస్తే ఈసారి ఆలయానికి భక్తుల తాకిడి విశేషంగా పెరిగిందని, తదనుగుణంగానే హుండీ ఆదాయం కూడా భారీగా సమకూరిందని తెలిపారు. ముఖ్యంగా నవరాత్రుల ఉత్సవాల వేళ ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు హైదరాబాద్, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారని పేర్కొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని, భక్తులు సమర్పించిన ఈ విరాళాలను ఆలయ ప్రాంగణ విస్తరణ, నిత్యాన్నదానం, అభివృద్ధి పనుల కోసం సద్వినియోగం చేస్తామని ఆమె వివరించారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ సిబ్బంది, ఆలయ ప్రధాన అర్చకులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

మారుతి నగర్‌కు 'రహదారి' వెలుగులు

- అధికారులతో మాట్లాడి రోడ్డు మంజూరు చేయించిన శశిధర్ రెడ్డి
- కాటా శ్రీనివాస్ గౌడ్ సహకారంతోనే సాధ్యమైందని వెల్లడి

అమీన్‌పూర్, అక్టోబర్ 05:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని ప్రతి బస్తీ, కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి స్పష్టం చేశారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని మారుతి నగర్‌లో నూతనంగా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఆయన స్థానిక కాలనీ వాసులతో కలిసి కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ... గత కొద్దిరోజులుగా మారుతి నగర్ పరిధిలో అంతర్గత రహదారులు సరిగ్గా లేక కాలనీవాసులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు



పడుతున్న విషయాన్ని తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. వెంటనే ఈ సమస్యను పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి త్వరితగతిన సీసీ రోడ్డు పనులను మంజూరు చేయించారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్నామని పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి, గడువులోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న రోడ్డు సమస్య పరిష్కారం కావడంతో స్థానిక కాలనీవాసులు, మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించిన కాటా శ్రీనివాస్ గౌడ్, శశిధర్ రెడ్డిలకు కాలనీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గీతంలో ఎడిటింగ్, ప్రచురణపై కార్యశాల

పటాన్‌చెరు, అక్టోబర్ 05:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

వ్రాతప్రతి నుంచి మార్కెట్ వరకు.. సంపాదకత్వం, ప్రచురణలను విద్యార్థులకు పరిచయం చేస్తూ, దానిని ఆచరణాత్మకంగా తెలియజేసే రెండు రోజుల కార్యశాల సోమవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో ప్రారంభమైంది. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్‌హెచ్ఎస్)కు చెందిన ఆంగ్ల, ఇతర భాషల విభాగం దీనిని ఏర్పాటు చేసింది. ఓరియంట్ బ్లాక్ స్వాన్, జుబాన్ బుక్స్ వారి సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యశాలలో పాల్గొనే వారికి సమకాలీన ప్రచురణ పద్ధతులపై ఆచరణాత్మక అవగాహనను అందిస్తోంది. ఈ సందర్భంగా, జుబాన్ వారి 'పోస్టర్ ఉమెన్' కలెక్షన్స్ ప్రదర్శనను కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యశాలలో స్త్రీవాద రచయిత్రి, ప్రచురణకర్త, యాక్టివిస్ట్ ఊర్వశి బుటాలియా, ది ఇండియా ఫోరమ్ ఎడిటర్-ఇన్-చీఫ్ సి.రామ్మనోహర్ రెడ్డి, ఓరియంట్ బ్లాక్ స్వాన్. హ్యుమానిటీస్ అసిస్టెంట్ పబ్లిషర్ శ్రీనాథ్ శ్రీధరన్ తో సహా పలువురు ప్రముఖ పబ్లిషింగ్ నిపుణులు పాల్గొంటున్నారు. తొలిరోజు, ఎస్. శ్రీనాథ్ ప్రచురణ వ్యవస్థ, సంపాదకీయ పని విధానాలు, విద్యాపరమైన పుస్తక నిర్మాణం, కాపీరైట్, అనుమతులు, సంస్థాగత శైలి ప్రమాణాలు, అలాగే కంటెంట్, కాపీ ఎడిటింగ్ వంటి అంశాలపై దృష్టి సారించారు. ఒక వ్రాతప్రతిని ప్రచురణ దశకు తీసుకువెళ్లడంలో ఇమిడి ఉన్న సంపాదకీయ, ఉత్పత్తి ప్రక్రియలపై ఇందులో పాల్గొంటున్న వారికి ఆచరణాత్మక అవగాహన కల్పించడానికి, ఒక





ప్రత్యేక కాపీ-ఎడిటింగ్ అభ్యాసాన్ని నిర్వహించారు. రెండు రోజు ఊర్వశి బుటాలియా, డాక్టర్ సి. రామ్మనోహర్ రెడ్డిల సెషన్లు ఉంటాయి. 'చారిత్రక రికార్డుల అన్వేషణలో స్త్రీవాదులు', 'స్త్రీవాద ప్రచురణ రాజకీయాలు, ఆచరణ' అనే అంశాలపై ఊర్వశి ప్రసంగించనున్నారు. పోస్టర్ ఉమెన్ ఆర్కైవ్ ను నిర్మించడంలో జుబాన్ అనుభవాన్ని, దాని ప్రచురణ కార్యక్రమం యొక్క పరిణామాన్ని, ప్రచురణ, రాజకీయాలు, భావజాలం, ఆర్థిక శాస్త్రం మధ్య ఉన్న సంబంధాన్ని అన్వేషిస్తారు. అలాగే డాక్టర్ రెడ్డి 'డిజిటల్ వార్తా ప్రచురణ: అవకాశాలు, సవాళ్లు' అనే అంశంపై ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా ఆయన భారతదేశ డిజిటల్ వార్తా రంగం, దాని ప్రభావం, పరిమితులు, ఈ రంగానికి వస్తున్న అవకాశాలను పరిశీలిస్తారు. ఈ కార్యశాల, ఒక వ్రాతప్రతి ప్రయాణంలోని వివిధ దశలైన ఎడిటింగ్, ప్రూఫ్ రీడింగ్ నుంచి ఉత్పత్తి, మార్కెటింగ్, వ్యాప్తి వరకు విద్యార్థులకు పరిచయం చేయడం ద్వారా, విద్య, ప్రచురణ పరిశ్రమకు మధ్య ఉన్న సంబంధాన్ని బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తుంది. ఈ కార్యక్రమాన్ని ఆంగ్ల, ఇతర భాషల విభాగం అధ్యాపకులు డాక్టర్ దేబద్రిత చక్రవర్తి, డాక్టర్ ప్రతీమ్ దాస్ నిర్వహిస్తున్నారు. గీతంలో ప్రపంచ వాస్తుశిల్ప దినోత్సవంగీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ సోమవారం ప్రపంచ వాస్తుశిల్ప దినోత్సవం 2026ను ఘనంగా జరుపుకుంది. పలు విద్యార్థి సృజనాత్మక కార్యక్రమాలతో పాటు విజ్ఞానదాయకమైన ఆతిథ్య ఉపన్యాసంతో ఇవి మరింత ఆకట్టుకున్నాయి. ప్రఖ్యాత వాస్తుశిల్పి సమర్ రామచంద్ర అసోసియేట్స్ ప్రిన్సిపల్ ఆర్కిటెక్ట్ సమరేంద్ర ఎం. రామచంద్ర 'గృహ నిర్మాణం: ఒక మానవ దృక్పథం' అనే అంశంపై ప్రసంగించారు. వాస్తుశిల్పాన్ని మానవ-కేంద్రీకృత దృక్పథంతో అర్థం చేసుకోవడం యొక్క ప్రాముఖ్యతను ఈ సందర్భంగా ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ సదస్సు వర్ధమాన వాస్తుశిల్పులకు విలువైన అంతర్దృష్టులను అందించింది. ముఖాముఖిలో వక్తతో వారు చురుకుగా సంభాషించి, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. వివిధ విద్యార్థి కార్యక్రమాలలో విజేతల సృజనాత్మకత, ఉత్సాహాన్ని గుర్తించి, వారికి ప్రశంసా పత్రాలను అందజేయడంతో ఈ వేడుకలు ముగిశాయి. ఈ కార్యక్రమం విద్యార్థులకు సుసంపన్నమైన, ఆనందదాయమైన అనుభవాన్ని అందించడంతో పాటు, వాస్తుశిల్ప వృత్తిపట్ల వారిలో మరింత మక్కువను పెంపొందించింది.

కొలువుదీరిన 'వరాహి బాంకెట్ హాల్'



- పటాన్‌చెరులో ప్రారంభించిన తెలంగాణ యూత్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి

పటాన్‌చెరు,అక్టోబర్ 05:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణ పరిధిలోని మకుట అరుణ ఆర్కేడ్ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'వరాహి బాంకెట్ హాల్' ప్రారంభోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. కాంప్లెక్స్‌లోని మూడవ అంతస్తులో అత్యాధునిక హంగులతో, పూర్తి ఏసీ వసతితో తీర్చిదిద్దిన ఈ సువిశాలమైన బాంకెట్ హాల్‌ను తెలంగాణ యూత్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానికులకు అన్ని రకాల శుభకార్యాలకు అనువుగా ఉండేలా వరాహి బాంకెట్ హాల్‌ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. వివాహాలు, పుట్టినరోజు వేడుకలు, గృహప్రవేశాలు తదితర శుభకార్యాల నిర్వహణకు ఇది చక్కని వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ, ఈ బాంకెట్ హాల్ విజయవంతంగా కొనసాగాలని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాల్ నిర్వాహకులతో పాటు పలువురు స్థానిక ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

బొల్లారం విద్యారంగంలో విప్లవాత్మక అడుగు



- రూ.21.65 కోట్లతో నూతన విద్యా భవనాలు, తరగతి గదులకు శంకుస్థాపన
- ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

జిన్నారం, అక్టోబర్ 05:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని బొల్లారం డివిజన్ పరిధిలోని ప్రభుత్వ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పునకు బలమైన అడుగు పడిందని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. నిరుపేద, మధ్యతరగతి విద్యార్థులకు ఆధునిక వసతులతో కూడిన నాణ్యమైన విద్యను ఉచితంగా అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. సోమవారం ఉదయం బొల్లారం డివిజన్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సమీపంలో పట్టణ ప్రాంత నమూనా పాఠశాలల అభివృద్ధి పథకంలో భాగంగా రూ. 19.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన పాఠశాల భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ పాఠశాలలో పూర్వ ప్రాథమిక స్థాయి నుంచి ఇంటర్మీడియట్ వరకు అత్యాధునిక బోధనతో పాటు అన్ని రకాల మౌలిక సదుపాయాలు సమకూరుతాయని తెలిపారు.

అనంతరం రూ. 90 లక్షల వ్యయంతో ఆదర్శ బాలికల పాఠశాలలో నిర్మించనున్న అదనపు తరగతి గదుల పనులకు భూమిపూజ చేశారు. అలాగే పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో రూ. 1.65 కోట్ల నిధులతో నిర్మించిన ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహాన్ని ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రైవేటు సంస్థలకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతున్నామని, బొల్లారంలో నిర్మిస్తున్న ఈ విద్యా ప్రాంగణం భావితరాల భవిష్యత్తుకు బాటలు వేస్తుందన్నారు. నియోజకవర్గంలోని బల్దియా పరిధిలో దాదాపు రూ. 365 కోట్ల నిధులతో నమూనా పాఠశాలలు, అదనపు గదుల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ రాజు, మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



కుటుంబ కలహాలతో ఇంటి నుండి వెళ్లిపోయిన మహిళ - కేసు నమోదు

చేగుంట అక్టోబర్ 5 మెదక్ టుడే న్యూస్

జైత్రం తండాకు చెందిన కారంటోట్ సాలి అలియాస్ సాలవ్వ, భర్త పాండు, వయసు 45 సం.లు, వృత్తి కూలీ పని. నిన్న రాత్రి తన కుటుంబ సభ్యులతో గొడవపడి ఇంట్లో నుండి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీలభించకపోవడంతో ఈరోజు ఆమె కొడుకు కారంటోట్ గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



ఉపాధ్యాయుల సేవలను విద్యార్థులు ఎప్పటికీ గుర్తుంచుకోవాలి
చేగుంట ఉపసర్పంచ్ మొహమ్మద్ రఫీ



చేగుంట అక్టోబర్ 5 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఉపాధ్యాయులందరికీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చేగుంట ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ మనం ఏ స్థాయిలో ఉన్న, ఉపాధ్యాయులను ఎప్పటికీ గుర్తుంచుకోవాలని, వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని, తల్లి తండ్రి తర్వాత ఉపాధ్యాయులే విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర వహిస్తారని, విద్యార్థులను చెడు మార్గం నుంచి మంచి మార్గం వైపు నడిపించే వారే ఉపాధ్యాయులని, కాబట్టి విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠాలు విని, ఉన్నత స్థాయికి ఎదగాలని వారన్నారు. చేగుంట ఎంఈఓ నీరజ మాట్లాడుతూ ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులను సన్మానించడం గొప్ప విషయం అని, మీరు మా పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులందరినీ సన్మానించడం చాలా సంతోషమని వారన్నారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరరావు, ఉపాధ్యాయులు రఘుపతి,సుధాకర్ రెడ్డి,రాధ, రమా, రమాదేవి,చల్లా లక్ష్మణ్,సరస్వతి,, రావుల వెంకటేష్,శ్రీనివాస్ గౌడ్, శ్రీవాణి, మనోహర్ రావు,శారదా, ఉమా దేవి,ఉమా మహేశ్వరీ, విజయలత, కవిత,హిమవర్ష తదితరులు పాల్గొన్నారు

ఓట్లు తొలగించడం అంటే రాజ్యాంగంపై దాడే

- మెదక్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జూకంటి రాజాగౌడ్



చేగుంట అక్టోబర్ 5 మెదక్ టుడే న్యూస్

మూకుమ్మడిగా ఓట్లు తొలగించే అధికారం ఎవడికీ లేదని, అలాంటి దుర్మార్గపు చర్యను ఏ ప్రజాస్వామ్యవాదీ సమర్థించబోడని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జూకంటి రాజాగౌడ్ తీవ్రంగా మండిపడ్డారు. ఓటరు జాబితా నుంచి పౌరుల ఓట్లను మూకుమ్మడిగా తొలగించడం అంటే నేరుగా రాజ్యాంగం గుండెలపై కత్తితో పొడవడమేనని ఆయన హెచ్చరించారు. ఓటును తొలగించడం అంటే శరీరం నుంచి ఆత్మను పెకిలించి వేయడమేనని, ఓట్లు తొలగిస్తే ఈ దేశంలో రెండు రకాల పౌరులు పుడతారని పేర్కొన్నారు. ఓటు ఉన్నవాడు పౌరుడు, ఓటు లేనివాడు బానిస! ఇదేనా ప్రజాస్వామ్యం అని ప్రశ్నించారు.లక్షలకొద్దీ ఓట్లను తొలగించి సొంత దేశంలోనే పౌరులను రెండో తరగతి పౌరులుగా మార్చే ఏ ప్రక్రియ అయినా చట్టవిరుద్ధమని, అది రాజ్యాంగ హృదయంపై దాడిగా అభివర్ణించారు.ఇలా మూకుమ్మడిగా ఓట్లను తొలగించడం అంటే ఆర్టికల్ 14 (సమానత్వపు హక్కు), ఆర్టికల్ 326 (ఎన్నికల్లో ఓటు వేసే హక్కు)లను కాలరాయడమేనని అన్నారు. ఈ ఓటు హక్కు ఊరికే రాలేదని, మన పూర్వీకులు సుదీర్ఘ స్వాతంత్ర్య పోరాటం చేసి, ఎన్నో త్యాగాలు చేస్తే వచ్చిన హక్కుని, ఆర్టికల్ 326 ను మార్చడం ఎవరి తరమూ కాదని జూకంటి రాజాగౌడ్ పేర్కొన్నా

ఎస్సై తిరుపతి వేధింపులే పోలస సుధాకర్ ఆత్మహత్యాయత్నానికి కారణం మాజీ మంత్రి వేముల



భీంగల్ / బాల్కొండ : భీమ్‌గల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై తిరుపతి వేధింపులు తాళలేక నిరుపేద వెనుకబడిన తరగతికి చెందిన పొలాస సుధాకర్ అనే వ్యక్తి ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం అత్యంత బాధాకరమని, దురదృష్టకరమని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. రోడ్డు పక్కన టీస్టాల్ నడుపుకుంటూ జీవనం సాగించే ఒక సామాన్యున్ని పోలీసు అధికారి ప్రాణాల మీదికి తెచ్చే స్థాయికి వేధించడం గర్హనీయమని మండిపడ్డారు. భీమ్‌గల్ ఎస్సై తిరుపతి విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేయడం, అక్రమ ఇసుక వ్యాపారులతో చేతులు కలిపి దందాలు నడపడం, అమాయకులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి చితకబాది బూతులు తిడుతూ దౌర్జన్యాలు చేయడం నిత్యకృత్యంగా మార్చుకున్నారని ఆరోపించారు. ఈ అరాచకాలపై నిజామాబాద్ పోలీస్ కమిషనర్ (సీపీ) దృష్టికి గతంలోనే పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ, ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే మరింత బరితెగించి వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

బాధితుడి ఆరోగ్య పరిస్థితిపై ప్రతి అరగంట కోసారి ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రి వైద్యులు, యాజమాన్యంతో నిరంతరం సమీక్షిస్తున్నానని చెప్పారు.

పటాన్‌చెరు అభివృద్ధిలో పచ్చదనానికి పెద్దపీట ప్రభుత్వ స్థలాల్లో హరిత వనాలు,

మౌలిక వసతుల కల్పనపై కలెక్టర్‌తో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి భేటీ

పటాన్‌చెరు, అక్టోబర్ 05
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

వేగంగా విస్తరిస్తున్న పటాన్‌చెరు నియోజకవర్గంలో భవిష్యత్ మౌలిక వసతులతో పాటు పర్యావరణ పరిరక్షణ, విస్తారమైన మొక్కల పెంపకానికి అనుగుణంగా ప్రభుత్వ స్థలాలను కేటాయించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. సోమవారం సాయంతం సంగారెడ్డిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్‌తో సమావేశమైన ఎమ్మెల్యే, నియోజకవర్గ ప్రగతితో పాటు పచ్చదనం విస్తరణపై కీలక వినతులు సమర్పించారు.

హరిత సబ్‌స్టేషన్లు -- నాణ్యమైన విద్యుత్ సరఫరా

పట్టణీకరణ, రియల్ ఎస్టేట్ విస్తరణతో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగిన నేపథ్యంలో:ఘనాపూర్, ఈదుల నాగులపల్లి, కర్దనూరు చౌరస్తా, వెలిమల తండా ప్రాంతాల్లో 33/11 కేవీ నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని



కోరారు. సబ్‌స్టేషన్ల ఆవరణలను పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు, చుట్టూ భారీగా నీడనిచ్చే చెట్లు నాటేలా విశాలమైన స్థలాలను ఎంపిక చేయాలని ప్రతిపాదించారు.

ఇస్నాపూర్ పోలీస్ స్టేషన్ -- గ్రీన్ క్యాంపస్ నిర్మాణం

ఇస్నాపూర్ పరిధిలో నూతనంగా మంజూరైన పోలీస్ స్టేషన్ శాశ్వత భవనం కోసం సర్వే నంబర్ 496లో 2 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండటంతో పాటు, ఠాణా ప్రాంగణం పచ్చని చెట్లతో కూడిన 'గ్రీన్ క్యాంపస్'గా విలసిల్లేలా ప్రణాళికలు రూపొందించాలని కోరారు.కొల్లూరు మిగులు భూమి

'అర్బన్ గ్రీన్ పార్కులు', స్థానిక అవసరాలు


తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొల్లూరులో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం సర్వే నంబర్ 203లో కేటాయించిన 145 ఎకరాల్లో సుమారు 25 ఎకరాలు నిరుపయోగంగా ఉందని ఎమ్మెల్యే వివరించారు.ఈ మిగులు భూమిని ఇతర అవసరాలకు కాకుండా స్థానిక ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు.కాంక్రీట్ వాతావరణం నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించేలా మోడల్ మార్కెట్, హిందూ-ముస్లిం-క్రైస్తవ స్మశాన వాటికలు, అలాగే వేలాది మొక్కలతో కూడిన అర్బన్ గ్రీన్ స్పేసెస్ (ప్రజా ఉద్యానవనాలు/వాకింగ్ ట్రాక్‌లు) ఏర్పాటు చేయాలని కోరారు.

జర్నలిస్టుల సంక్షేమం -- కలెక్టర్ సానుకూల స్పందన

సమాజానికి, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే అంశాన్ని పరిశీలించాలని ఎమ్మెల్యే కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.ఈ అంశాలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ప్రతీక్ జైన్, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని మౌలిక వసతులు, పర్యావరణ అనుకూల అభివృద్ధి దిశగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

తెలంగాణను అంతర్జాతీయ విద్యా కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం

హైదరాబాద్, అక్టోబరు 5 :



తెలంగాణను అంతర్జాతీయ విద్యా కేంద్రంగా అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పేర్కొన్నారు. డిసెంబర్ 2027 నాటికి 67 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను పూర్తి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం, ఫ్యూచర్ సిటీలో విద్యాసంస్థల ఏర్పాటుపై సీఎస్ సంజయ్ జాజు ఈరోజు (సోమవారం) సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. జూన్ 2028 నాటికి 87 స్కూళ్ల ఏర్పాటుకు ప్రణాళిక చేస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో దశలవారీగా యంగ్ ఇండియా స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు సీఎస్ వెల్లడించారు. ఒక్కో స్కూల్‌కు సుమారు 26 ఎకరాల్లో ఆధునిక మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఒకే క్యాంపస్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. క్రీడా మైదానాలు, హాస్టళ్లు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఫ్యూచర్ సిటీలో విదేశీ యూనివర్సిటీల క్యాంపస్‌లకు ప్రత్యేక విధానం తీసుకువస్తామని చెప్పారు.ఇందుకోసం లండన్, బర్మింగ్‌హామ్ యూనివర్సిటీలతో పాటు మరో 4 విదేశీ వర్సిటీలు ఆసక్తి చూపిస్తున్నాయని సీఎస్ వివరించారు. విదేశీ వర్సిటీలకు మౌలిక వసతులు, పెట్టుబడులు, అనుమతులపై సమగ్ర విధానం ప్రవేశపెడతామని అన్నారు. గ్లోబల్ సమ్మిట్ నాటికి స్పష్టమైన కార్యాచరణ, ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు.

భీమ్‌గల్ పీఎస్‌లో వ్యక్తి ఆత్మహత్యాయత్నం..

పోలీసులే కారణమని కుటుంబ సభ్యుల ఆరోపణ



నిజామాబాద్, అక్టోబర్ 12: జిల్లాలోని భీమ్‌గల్ పోలీస్ స్టేషన్‌లో సుధాకర్ అనే వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పు అంటించుకున్నాడు. దీంతో అతడికి తీవ్రంగా గాయపడ్డాడు. మెరుగైన వైద్య చికిత్స కోసం అతడిని ఆర్మూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసుల వేధింపుల వల్లే సుధాకర్ ఆత్మాహత్యాయత్నానికి పాల్పడ్డాడని అతడి కుటుంబ సభ్యులు ఆరోపించారు.భీమ్‌గల్ పట్టణంలో సుధాకర్ హోటల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే రాత్రి 10.00 గంటల తర్వాత హోటల్‌లోని టేబుళ్లు బయట రహదారి పక్కన పెటాడు. గస్తీ విధులు నిర్వహిస్తున్న పోలీసులు.. రహదారిపై ఆ టేబుళ్లు తీయాలని సుధాకర్‌ను ఆదేశించారు. అతడు కాస్తా ముక్త సరిగా సమాధానం ఇచ్చాడు. దీంతో హోటల్ టేబుళ్లను అక్కడి నుంచి పోలీసులు తరలించారు. ఈ సందర్భంగా టేబుళ్లను వదిలి వెళ్లాలంటూ పోలీసులను సుధాకర్ బతిమిలాడాడు.కానీ వాటిని వారు వదిలి వెళ్లలేదు. ఈ నేపథ్యంలో సుధాకర్‌పై ఎస్ఐ తిరుపతి కేసు నమోదు చేశారు. ఇక సోమవారం కోర్టుకు వెళ్లాలంటూ సుధాకర్‌ను పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. దీంతో అతడు తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. దాంతో తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ తన ఒంటిపై పోసుకుని నిప్పింటించుకుని ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టాడు. అతడి పరిస్థితి విషమంగా మారింది. ఈ నేపథ్యంలో మెరుగైన వైద్య చికిత్స కోసం అతడిని ఆర్మూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఈ నెల 9న ఆర్టీసీలో గుర్తింపు ఎన్నికలు - రసవత్తరంగా ముక్కోణపు పోరు

హైదరాబాద్ : తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్? ఆర్‌టీసీ)లో పది సంవత్సరాల తర్వాత గుర్తింపు ఎన్నికలు జరుగుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాన కార్మిక సంఘాలు గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తూ ముందడుగు వేస్తున్నాయి. ఈ మేరకు పథక రచన చేస్తున్నాయి. దీంతో ఎన్నికల సమీకరణాలు వేగంగా మారుతున్నా యి. ఈసారి యూనియన్ల మధ్య పోటీ కాకుండా కార్మిక సంఘాలు వేర్వేరు కూటములుగా ఏర్పడటంతో ముక్కోణపు పోరు నెలకొంది.ప్రధానంగా అధికార కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వర్కర్స్? యూనియన్? (టీడబ్ల్యూయూ)కు అనూహ్యంగా మద్దతు ప్రకటించింది. దీంతో ఈ ఎన్నికలకు రాజకీయ ప్రాధాన్యం సంతరించుకొంది. మరోవైపు ప్రధాన సంఘం ఎంప్లాయీస్ యూనియన్? (ఈయూ)కు మద్దతు ప్రకటించిన సీపీఐ ఈ



ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొంది.ప్రతి కార్మికుడికి రెండేసి ఓట్లుఈ సంపత్సరం నిర్వహించే ఎన్నికల్లో ప్రతి కార్మికుడికి రెండేసి ఓట్లుంటాయి. ఒకటి రాష్ట్ర స్థాయి గుర్తింపు సంఘానికి కాగా, మరొకటి రీజియన్ స్థాయి గుర్తింపు సంఘానికి ఓటేస్తారు. వామపక్ష పార్టీల కార్మిక సంఘాల అనుబంధ సంఘాలు ఎంప్లాయీస్? యూనియన్? (ఈయూ), స్టాఫ్? వర్కర్స్? యూనియన్? (ఎస్?డబ్ల్యూఎఫ్?) వేర్వేరు కూటముల్లో ఉన్నాయి. ఈయూతో తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ), నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ) జట్టు కట్టాయి. ఈ కూటమి నుంచి రాష్ట్ర స్థాయి గుర్తింపు సంఘానికి ఈయూ పోటీపడుతోంది. మొత్తం 11 రీజియన్లుఆర్టీసీలో మొత్తం 11 రీజియన్లు ఉన్నాయి. వీటిలో వరంగల్?, ఖమ్మం రీజియన్?లలో ఎన్?ఎంయూ, మిగిలిన తొమ్మిది రీజియన్లలో గుర్తింపు సంఘం కోసం టీఎంయూ ఈ కూటమి నుంచి బరిలో నిలిచింది. నీఐటీయూ అనుబంధ ఎస్‌డబ్ల్యూఎఫ్ తెలంగాణ వర్కర్స్ యూనియన్ (టీడబ్ల్యూయూ)తో జట్టు కట్టింది. టీడబ్ల్యూయూ రాష్ట్ర స్థాయితో పాటు తొమ్మిది రీజియన్?లలో పోటీ చేస్తోంది. నల్గొండ, ఖమ్మం రీజియన్లలో ఎస్‌డబ్ల్యూఎఫ్‌కు మద్దతు ఇస్తోంది. టీజేఎంయూ, బహుజన వర్కర్స్ యూనియన్ మరో కూటమిగా ఏర్పడ్డాయి.

నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్.. అక్టోబర్ 29న బీఆర్ఎస్వీ నిరసన

హైదరాబాద్ : తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగబాలు డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి రేవంత్ రెడ్డి ప్రకటించిన 1000 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ నిరసన ర్యాలీ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తుంగ బాలు మాట్లాడుతూ.. బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో అక్టోబర్ 29న నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఉన్న అన్ని విశ్వవిద్యాలయాల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేసి, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల



చేస్తామని, 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, నిరుద్యోగ భృతి అందిస్తామని, ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ పోస్టులను పారదర్శకంగా భర్తీ చేస్తామని చెప్పిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని గుర్తు చేశారు.ఉద్యోగ నియామకాల్లో తీవ్ర జాప్యం..గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, డీఎస్సీ, పోలీస్, వైద్యారోగ్య శాఖ తదితర నియామకాలను వేగవంతం చేస్తామని ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని తుంగ బాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ నియామకాల్లో తీవ్ర జాప్యం, పరీక్షల నిర్వహణలో స్పష్టత లేకపోవడం, తరచూ షెడ్యూళ్లలో మార్పులు, ఖాళీల భర్తీలో నిర్లక్ష్యం కారణంగా లక్షలాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తుపై ఆందోళనతో ఉన్నారని పేర్కొన్నారు.ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి సిద్ధమవుతున్న అభ్యర్థులను ప్రభుత్వం నిరాశకు గురిచేస్తోందని తుంగ బాలు విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు కొంపల్లి నరేష్, చాప భాస్కర్, కొమ్మనబోయిన సైదులు యాదవ్, అద్వైత్, వల్లమల్ల సూర్యప్రకాష్, కొండ గణేష్, ప్రసన్న కుమార్, సురేష్, రవికిరణ్, నిరంజన్, ప్రభాకర్, నితీష్ కుమార్, మహేష్, పరశురాం, సాయి కిరణ్, శాంతి కుమార్, రమేష్, శివ ప్రసాద్, కరుణాకర్, ముకేశ్, వినయ్, సాయి, నవీన్, మహేష్, సాయి చరణ్, శౌర్య మనోజ్, మహేందర్, మహిపాల్, కుమార్, శ్రీశైలం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


గిరిజన బాలికలకు ఫోన్ చేసి లైంగికంగా వేధించిన దుండగులు.. ఇద్దరి ఆత్మహత్యాయత్నం



వరంగల్ జిల్లా : వరంగల్ జిల్లా ఖానాపూర్‌లో దారుణం చోటు చేసుకుంది. ఇద్దరు గిరిజన బాలికలకు దుండగులు ఫోన్ చేసి లైంగిక వేధింపులకు గురి చేశారు. పోకిరీల వేధింపులు తాళలేక ఇద్దరు బాలికలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే వారిని మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

35 మంది జూనియర్ లెక్చరర్లను తొలగించిన ఇంటర్మీడియట్ విద్యాశాఖ

రంగారెడ్డి :ఇంటర్మీడియట్ విద్యాశాఖ సంచలన నిర్ణయం తీసుకుంది. 35 మంది జూని యర్ లెక్చరర్లను (జూ) ఉద్యోగాలను నుంచి తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసిం ది. వీరు నకిలీ పీజీ సర్టిఫికెట్లతో లెక్చ రర్ ఉద్యోగాలు పొందారని, వీరికి ఇచ్చి న షోకాజ్ నోటీసులకు సరైన సమా ధానంతో రాలేదు. అందుకే వీరిని విధుల నుంచి తొలగిస్తున్నామని ఇంట ర్మీడియట్ విద్యాశాఖ జారీ చేసిన ఆదేశాల్లో పేర్కొంది. 2014 కంటే ముందునుంచే కాంట్రాక్ట్ లెక్చరర్లుగా పనిచేస్తున్న సుమారు 3000కు పైగా మందిని 2023లో రెగ్యులరైజ్ చేశారు.అయితే వీరిలో కొంతమంది ఇతర రాష్ట్రాల్లోని 16కు పైగా యూనివర్సిటీ ల్లో చదివినట్లు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సర్టిఫికెట్లు ఒరిజినలా లేదా నకిలీవా అని తెలుసుకునేందుకు ఇంటర్ విద్యాశాఖ అధికారులు ఆ యూనివర్సిటీలను పరిశీలించారు. ఆ సర్టిఫికెట్లు నకిలీవి అని తేలడంతో వారికి ముందుగా నోటీసులు జారీ చేశారు. వాటికి సరైన సమాధానం రాకపోవడంతో వారిని ఉద్యోగాల నుంచి తొలగించారు. వీరు రాష్ట్రంలోని రంగారెడ్డి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, నిర్మల్, కుమ్రం భీం ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, నల్లగొండ, సూర్యాపేట, నిజామాబాద్, నాగర్‌కర్నూలు, సిద్దిపేట, సంగారెడ్డి, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, వికారాబాద్, జగిత్యాలలోని జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్నారు.



40 శాతం లాభాల వాటా ప్రకటించడంలో జాప్యమెందుకు?

రుద్రంపూర్, అక్టోబర్ 05 :



కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య డిమాండ్ చేశారు. సోమవారం సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు, డిపార్ట్‌మెంట్స్ వద్ద వినతిపత్రాలు సమర్పించారు. దానిలో భాగంగానే కొత్తగూడెం, కార్పొరేట్ ఏరియాలో వినతిపత్రాలు సమర్పించారు, ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక లాభాలను వెంటనే ప్రకటించి, కార్మికులకు 40 శాతం లాభాల వాటాను ప్రకటించి చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి అభివృద్ధికి, బొగ్గు ఉత్పత్తికి కార్మికులు అందిస్తున్న సేవలు కీలకమని ఏఐటీయూసీ పేర్కొంది. కార్మికుల శ్రమతో సంస్థకు లాభాలు వస్తున్నప్పుడు ఆ లాభాల్లో కార్మికులకు తగిన వాటా అందించడం యాజమాన్యం బాధ్యత అన్నారు. గతంలో కొనసాగుతున్న సంప్రదాయాన్ని కొనసాగిస్తూ గుర్తింపు పొందిన కార్మిక సంఘంతో చర్చించి లాభాల వాటాను ప్రకటించాలని డిమాండ్ చేశారు.సింగరేణిలో ఉత్పత్తికి, కార్మికుల రక్షణకు అవసరమైన మెటీరియల్, పరికరాల కొరత ఏర్పడుతున్నట్లు కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఏఐటీయూసీ నాయకులు తెలిపారు. మెటీరియల్ కొనుగోలుకు నిధుల కొరత ఉందని యాజమాన్యం పేర్కొంటున్న పరిస్థితి ఆందోళనకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్పత్తి లక్ష్యాల సాధనతో పాటు కార్మికుల ప్రాణ రక్షణకు అవసరమైన పరికరాలు, మెటీరియల్‌ను తక్షణమే అందుబాటులోకి తేవాలని కోరారు. అక్టోబర్, నవంబర్ నెలల్లో కార్మికులకు చెల్లించాల్సిన పండుగ అడ్వాన్స్, లాభాల వాటా, దీపావళి బోనస్, పి.ఎల్.ఆర్.ఎస్. వంటి ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో అందించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. చెల్లింపుల్లో జాప్యం జరిగితే కార్మికులు, వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని తెలిపారు.సింగరేణికి తెలంగాణ జెన్‌కో, ట్రాన్స్‌కో సంస్థల నుంచి సుమారు రూ.59 వేల కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నట్లు ఏఐటీయూసీ పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని ఆ బకాయిలను వెంటనే సింగరేణికి ఇప్పించాలని కోరింది. బకాయిలు అందితే సంస్థ ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయడంతో పాటు ఉత్పత్తి, రక్షణకు అవసరమైన మెటీరియల్ కొనుగోలు చేయడానికి, కార్మికుల ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో చెల్లించడానికి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శులు ఎస్.వి.రమణమూర్తి,, నితిన్, పిట్ కార్యదర్శిలు భుక్య రమేష్, మధు కృష్ణ, కమల్, సురేందర్, మెంగన్ రవి, కోటి, నరేష్, సుధీర్, అనంతలక్ష్మి, రమేష్, మల్లికార్జున్, శ్యాం కిరణ్, నాయకులు రామచందర్ సందీప్, సాయిపవన్, మురళి, ఓదెలు, శ్రీనివాస్, అవినాష్, రాజాలపూడి సాంబమూర్తి, రమేష్, కరుణాకర్, గుమ్మడి మురళి, సురేందర్ రెడ్డి, కుమార్ రావు, సందీప్ పాల్గొన్నారు.

ప్రాజెక్టుల గ్రౌండింగ్‌పై ప్రత్యేక దృష్టి - ఎస్ఐపీబీ ద్వారా 388 ప్రాజెక్టులకు ఆమోదం

రాష్ట్రానికి వచ్చిన భారీ పెట్టుబడులను కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ఎస్ఐపీబీ ద్వారా ఆమోదించిన 388 ప్రాజెక్టుల వల్ల సుమారు 14 లక్షల కోట్ల పెట్టుబడులు, 10,79,000 మందికి ఉపాధి అవకాశాలు రానున్నాయి. విశాఖపట్నం భాగస్వామ్య సదస్సుకు ముందే కనీసం 75 నుంచి 80 శాతం ప్రాజెక్టులను గ్రౌండింగ్ చేయాలని సర్కారు లక్ష్యంగా పెట్టుకుంది. నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అవసరమైన అనుమతులను వేగంగా మంజూరు చేస్తూ పెట్టుబడిదారులకున్న అడ్డంకుల్ని తొలగించే దిశగా అధికారులు చర్యలు చేపడుతున్నారు.ప్రాజెక్టుల ద్వారా ప్రజలకు ఉపాధి : రాష్ట్రంలో ప్రాజెక్టులను గ్రౌండింగ్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఎస్ఐపీబీ ఆమోదించిన ప్రాజెక్టుల్లో పరిశ్రమలు, వాణిజ్య రంగానికి చెందినవే అత్యధికంగా ఉన్నాయి. ఈ శాఖకు సంబంధించి 110 ప్రాజెక్టుల ద్వారా 4,91,000 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. వీటి ద్వారా 3,52,000 మందికి ఉపాధి కల్పించనున్నట్లు సంస్థలు ప్రతిపాదించాయి. విద్యుత్ శాఖ పరిధిలో 97 ప్రాజెక్టులు, 4,15,000 కోట్ల పెట్టుబడులతో 4,74,000 ఉద్యోగాలు కల్పించనున్నాయి. ఐటీ శాఖకు చెందిన 83 ప్రాజెక్టుల ద్వారా 4,60,000 కోట్ల పెట్టుబడులతో 2,06,000 మందికి ఉపాధి రానుంది. పర్యాటక రంగంలో 63 ప్రాజెక్టుల ద్వారా 13 వేల కోట్ల పెట్టుబడులతో 22 వేల ఉద్యోగాలు ప్రతిపాదించారు.ఐ అండ్ ఐ పరిధిలో 5 ప్రాజెక్టులు12 వేల కోట్లతో 8 వేల మందికి, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోని 30 ప్రాజెక్టులు 15 వేల కోట్లతో 17 వేల మందికి ఉపాధి కల్పించనున్నాయి. మొత్తం ఎస్ఐపీబీ ఆమోదించిన పెట్టుబడుల్లో పరిశ్రమలు, ఐటీ, నెడ్‌క్యాప్ ప్రాజెక్టుల వాటానే 98 శాతంగా ఉంది. మొత్తం పెట్టుబడుల్లో పరిశ్రమలశాఖ 35 శాతంతో మొదటి స్థానంలో ఉంది. ఐటీ రంగం 33 శాతం, నెడ్‌క్యాప్ 30 శాతం వాటాతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. గత నెలలో జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన 29 ప్రాజెక్టులను మినహాయిస్తే అంతకుముందు జరిగిన 20 ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా 359 ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చారు. వీటిలో 179 ప్రాజెక్టులు శంకుస్థాపన లేదా ఆ తర్వాతి దశల్లో ఉన్నాయి. మరో 180 ప్రాజెక్టులు ప్రభుత్వ జీవోలు, భూసేకరణ ప్రక్రియ దశలో ఉన్నాయి.“మేము ఇతర రాష్ట్రాల కంటే వేగంగా అనుమతులను మంజూరు చేస్తున్నాము. ఉదాహరణకు గూగుల్ డేటా సెంటర్ కోసం ‘ప్రీ-ఫ్యాబ్’ (యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి మేము ఫిబ్రవరిలోనే అనుమతులు జారీ చేశాము. భూమికి సంబంధించిన అనుమతులు, పర్యావరణ అనుమతి (జుజ)ఇతర అవసరాలకు సంబంధించిన అనుమతులు కూడా అంతే వేగంగా మంజూరు చేశారు. ఫలితంగా ఆ ప్రీ-ఫ్యాబ్ యూనిట్ నవంబర్‌లో ప్రారంభం కానుంది. భూమి అందుబాటులో ఉన్న చోట మేము వెంటనే దానిని కేటాయిస్తాము. అయితే భూసేకరణ అవసరమైన సందర్భాల్లో కొంత జాప్యం జరుగుతుంది. మేము 9,000 ఎకరాల పట్టా భూమిని సేకరించాలని యోచిస్తున్నాము. ఇందుకోసం రూ.2,500 కోట్ల రుణం తీసుకుంటున్నాం” -యువరాజ్, పరిశ్రమల శాఖ కార్యదర్శిగ్రౌండింగ్‌కు తీసుకెళ్లాలని ప్రభుత్వం లక్ష్యం : నవంబర్‌లోగా ఈ ప్రాజెక్టుల్లో 75 శాతం గ్రౌండింగ్ చేయించడమే అధికారుల లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం శంకుస్థాపన దశకు చేరుకున్న ప్రాజెక్టుల సంఖ్య 46గా ఉంది.



రాంబిల్లి సెజ్‌లో కొత్త విద్యుత్ ఉపకేంద్రం..



అనకాపల్లి జిల్లా, అక్టోబర్ 5 : జిల్లాలోని రాంబిల్లి సెజ్ పరిధిలో నూతనంగా నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాన్ని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ (సోమవారం) ప్రారంభించారు. అచ్యుతాపురం సెజ్ పరిధిలో కంపెనీలకు విద్యుత్తు అందించేందుకు ఈ 220/132//33 కె.వి విద్యుత్ ఉప కేంద్రాన్ని (గ్యాస్ ఇన్సులేటెడ్) నిర్మించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నూతన పరిశ్రమలకు అవకాశం కల్పిస్తోందన్నారు. గత ప్రభుత్వం పరిశ్రమలకు విద్యుత్ సబ్‌స్టేషన్లను అశ్రద్ధ చేసిందని విమర్శించారు.గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన విద్యుత్ సబ్‌స్టేషన్‌లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు పునరుద్ధరణ చేయడం జరిగిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఏపీ ఆర్ డీసీ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, కలెక్టర్ విజయ్ కృష్ణన్ హాజరయ్యారు.

వివేకా హత్య కేసులో జగన్ మౌనం నేరాంగీకారమే



అమరావతి, అక్టోబర్ 5: వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు(సోమవారం) మీడియాతో మాట్లాడుతూ.. జగన్‌ది వైసీపీ కాదని.. గొడ్డలి పార్టీ అంటూ వ్యాఖ్యానించారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి బాబాయి హత్య కేసులో నిందితులను పట్టుకోలేకపోయారని.. వివేకా హత్యలో అంతిమంగా లబ్ధిదారుడు జగనేనని ఆధారాలు వెల్లడించాయన్నారు. వివేకా హత్య కేసులో జగన్మోహన్ రెడ్డి మౌనం నేరాంగీకారమే అని అన్నారు. ఈ కేసులో నిజాలు బయటపడితే జగన్ రాజకీయ భవిష్యత్తు కటకటాలే అంటూ సంచలన కామెంట్స్ చేశారు. పేదవాడి సొంతింటి కలను చిదిమేసింది గత జగన్ రెడ్డి ప్రభుత్వమే అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో యుద్ధప్రాతిపదికన పేదల సొంతింటి నిర్మాణం జరుగుతోందన్నారు. కేంద్రం సహకారంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పరుగులు పెడుతోందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకు జగన్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అమరజీవి జలధార ద్వారా ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందిస్తామని చెప్పారు. పల్లె పండుగ 3.0తో రూ.11 వేల కోట్లతో గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రాయలసీమకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో హంద్రీ-నీవాకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని మండిపల్లి అన్నారు. హంద్రీ-నీవాను అభివృద్ధి చేసి, కుప్పానికి నీళ్లు అందించిన ఘనత చంద్రబాబుదే అని అన్నారు. హార్టీకల్చర్ హబ్‌గా రాయలసీమను తీర్చిదిద్దుతూ ‘రాయల సీమ రైజింగ్’కు బాటలు వేస్తున్నామన్నారు. అన్నారు. ‘ఏకగ్రీవాలు మా విధానం కాదు.. పారదర్శక ఎన్నికలే మా విధానం’ అని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ అమలు విషయంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

విజయవాడ ఉత్సవ్ సీజన్-2కు శంకుస్థాపన.. 4 వేల మంది కళాకారులతో భారీ కార్నివాల్



విజయవాడ, అక్టోబర్ 5: సింగ్‌నగర్ స్టేడియంలో విజయవాడ ఉత్సవ్ సీజన్ 2 పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా బోండా ఉమా కుమారుడు బోండా సిద్ధార్థ, ఏపీ భవన నిర్మాణ కార్మికుల సలహా సంఘం చైర్మన్ గొట్టిముక్కల రఘు, ఆంధ్రప్రదేశ్ కల్చరల్ కార్పొరేషన్ చైర్మన్ తేజస్విని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోండా సిద్ధార్థ మాట్లాడుతూ.. విజయవాడ ఉత్సవ్ 2 సీజన్ ఈసారి అద్భుతంగా జరగనుందని తెలిపారు. భారత రాష్ట్రపతి, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ ఉత్సవాలకు రానున్నారని చెప్పారు. దుర్గమ్మ, కృష్ణమ్మ చెంత ఆధ్యాత్మికత, ఆహ్లాదంతో ప్రజలకు సరికొత్త అనుభూతిని అందిస్తాయన్నారు. పున్నమిఘాట్, ఎంబీకే స్టేడియంలో ప్రదర్శనలు ఆకట్టుకుంటాయని.. ప్రజలంతా తరలివచ్చి దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొనాలని సిద్ధార్థ కోరారు.వైభవంగా ఉత్సవాల ఏర్పాటు: గొట్టిముక్కల రఘు సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో విజయవాడ ఉత్సవాల అంకురార్పణ జరిగిందని గొట్టిముక్కల రఘు తెలిపారు. మాకినేని బసవపున్నయ్య స్టేడియం, పున్నమి ఘాట్, సిద్ధార్థ ఫార్మా కాలేజీ, పవిత్ర సంగమం వద్ద వివిధ రకాల ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నారని అన్నారు. ఎంపీ కేశినేని చిన్ని , బొండా ఉమామహేశ్వరరావు సారథ్యంలో ఈ ఉత్సవాలను వైభవంగా ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. స్థానిక కళాకారులతో పాటు దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన సాంస్కృతిక బృందాలను తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలు కళాకారులకు రాబోయే కొన్ని నెలల పాటు జీవనోపాధిగా ఉంటాయన్నారు. ఈసారి ఉత్సవాల్లో ప్రత్యేకంగా లేజర్ షోలు, డ్రోన్ షోలు, క్రాకర్ షోలు అద్భుతంగా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.ఏలూరు రోడ్డులో భారీ కార్నివాల్: తేజశ్వినివిజయవాడ ఉత్సవ్ వేడుకలను పున్నమి ఘాట్‌తో పాటు, మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో కూడా నిర్వహించనున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ కల్చరల్ కార్పొరేషన్ చైర్మన్ తేజస్విని తెలిపారు. రాష్ట్రంలోని దాదాపు 40-45 రకాల జానపద, పరంపరాగత కళారూపాలు ఉంటాయన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కళాకారులు, ప్రముఖ గాయకులు, భజన్ జ్యామింగ్ బృందాలు, లైవ్ బ్యాండ్స్, మ్యూజికల్ కాన్సర్ట్‌లు ఇందులో భాగం కానున్నాయని చెప్పారు. విద్యార్థులు, యువత, మహిళలు, కుటుంబాల కోసం ఈ నెల 8 నుంచి 12వ తేదీ వరకు వివిధ పోటీలు నిర్వహిస్తారన్నారు. 20వ తేదీన జరిగే ఆఖరి రోజున 3 గజరాజులు, అమ్మవారి 9 అవతారాల విగ్రహాలు, నాలుగు వేల మంది కళాకారులతో ఏలూరు రోడ్డులో భారీ కార్నివాల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ముగింపు వేడుక కార్నివాల్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారని తేజశ్విని పేర్కొన్నారు.


అరసవల్లి ఆలయ అభివృద్ధికి రూ.55.74 కోట్లు.. రెండేళ్లలో ప్రాజెక్ట్ పూర్తి: రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం, అక్టోబర్ 5: అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామిని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.సోమవారం) దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో ఇంద్ర పుష్కరిణి సందర్శించిన అనంతరం ఆలయ అధికారులు, అర్చకులతో ఆలయ అభివృద్ధిపై రివ్యూ నిర్వహించారు. అనంతరం కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం సహకారంతో స్వదేశీ దర్శనం 2.0 కింద అరసవల్లి ఆలయానికి రూ.55.74 కోట్లు కేటాయించడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర టూరిజం మంత్రి గజేంద్ర సింగ్ షెరావత్‌కు శ్రీకాకుళం జిల్లా ప్రజలు తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారంతో అరసవల్లి క్షేత్రాన్ని అభివృద్ధి చేయాలని గత రెండేళ్లుగా చేసిన కృషికి ఇది ఒక మైలురాయిగా చెప్పుకొచ్చారు.
స్వదేశీ దర్శనం ప్రాజెక్ట్‌ను పూర్తి శాతం సంపూర్ణంగా



వినియోగిస్తామని కేంద్ర మంత్రి వెల్లడించారు. రెండు సంవత్సరాలలోపే ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసే ఆలోచనతో కార్యాచరణ రూపకల్పన చేస్తున్నామని చెప్పారు. అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయానికి దేశ, విదేశాల నుంచి భక్తుల తాకిడి పెరుగుతోందన్నారు. ప్రతి ఆదివారం 30 వేల మంది భక్తులతో దర్శనాలు జరుగుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో భక్తులు ఎక్కువగా రావడానికి తగు సౌకర్యాలు కోసం ప్లాన్ చేస్తున్నామని అన్నారు.గత రెండు సంవత్సరాలుగా రథసప్తమి వేడుకలను రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామని కేంద్ర మంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం ఆలయాలపై మంచి ఆలోచనతో పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తోందని తెలిపారు. అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టి పెట్టడం చాలా సంతోషమన్నారు. రాష్ట్రంలో ఒక ప్రతిష్ఠాత్మకమైన ఆలయంగా తయారు చేసే నమ్మకం తమకు ఉందన్నారు. ఇప్పటికే ఇంద్ర పుష్కరిణికి రూ.4 కోట్లతో పనులు జరిపిస్తున్నామని తెలిపారు. స్థానిక ప్రజలు కూడా ఆలయ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కోరారు.

విజయవాడ దసరా వేడుకలకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు ఆహ్వానం



ఢిల్లీ, అక్టోబర్ 5: విజయవాడలో ఘనంగా నిర్వహించనున్న దసరా నవరాత్రి వేడుకలు, విజయవాడ ఉత్సవ్-2.0కు రావాల్సిందిగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను ఆహ్వానించారు. ఈ మేరకు కేంద్ర మంత్రిని ఎన్టీఆర్ జిల్లా ఇన్‌ఛార్జ్, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని చిన్ని, ఎంపీ హరీశ్ బాలయోగి కలిసి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మవారి దివ్య ఆశీస్సులు పొందడంతో పాటు నగర సాంస్కృతిక వైభవాన్ని వీక్షించాలని కేంద్ర మంత్రిని వారు ఆహ్వానించారు. విజయవాడ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పేలా విజయవాడ ఉత్సవ్--2.0ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో దసరా నవరాత్రి వేడుకలతో పాటు విజయవాడ ఉత్సవ్‌లో కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ భాగస్వామ్యం కావాలంటూ ఆత్మీయంగా కోరారు.

విజయవాడలో పేలుడు పదార్థాల కలకలం.. ఆర్‌టీసీ బస్సులో వెలుగు చూసిన వైనం

విజయవాడ: విజయవాడ (కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో ఓ బస్సులో పేలుడు పదార్థాలు లభ్యమయ్యాయి. నరసారావుపేట నుంచి వచ్చిన ఆర్‌టీసీ బస్సులో ఓ ప్రయాణికుడి అప్రమత్తతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో ఈ విషయం నగరంలో కలకలం రేపడంతో ప్రయాణికులు, స్థానికులు ఆందోళనకు గురయ్యాయి.ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆసిఫ్ అలీ అనే వ్యక్తి నరసారావుపేట నుంచి విజయవాడకు బస్సులో వచ్చాడు. బస్సు దిగిన తరువాత తన బ్యాగుకు బదులు వేరే బ్యాగును తీసుకున్నాడు. తర్వాత ఆ బ్యాగును తెరిచిచూడగా అందులో పేలుడు పదార్థాలు కనిపించాయి. షాక్‌కు గురైన అతడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు.రంగంలోకి దిగిన కృష్ణలంక పోలీసులు బ్యాగును స్వాధీనం చేసుకుని పరిశీలించారు. బ్యాగులో 50 డిటోనేటర్లు, 46 జిలెటిన్ స్టిక్స్‌లు ఉన్నట్లు గుర్తించారు. బాంబ్, డాగ్ స్క్వాడ్లను రప్పించి బస్సుతో పాటు చుట్టూ ఉన్న పరిసరాలను తనిఖీ చేశారు. కృష్ణలంక ఎస్సై గిరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈ పేలుడు పదార్థాలను ఎవరు తీసుకొచ్చారు, ఎక్కడికి తరలిస్తున్నారనే విషయాలపై దర్యాప్తు చేస్తున్నారు. సీసీ ఫుటేజీలు, ప్రయాణికుల వివరాలను పరిశీలిస్తున్నారు. నగరంలో భద్రతను పెంచారు.



వైసీపీని వీడి టీడీపీలో చేరిన మైనార్టీ కుటుంబాలు

అమరావతి, అక్టోబర్ 05: వైసీపీ నుంచి టీడీపీలోకి వలసల కొనసాగుతోంది. తాజాగా సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో ఆ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ముస్లిం మైనార్టీ కుటుంబాలు భారీగా టీడీపీలో చేరాయి. సోమవారం స్థానిక ఎమ్మెల్యే, టీడీపీ నేత కందికుంట దుర్గాప్రసాద్ సమక్షంలో ఆయా కుటుంబాలు టీడీపీలో చేరాయి. వారికి కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో వందకు వంద శాతం స్థానాలను గెలిచి తీరుతామని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీలోని కొత్త, పాత వారందరికీ సముచితమైన స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హామీ ఇచ్చారు. ఇప్పటికే ఈ నియోజకవర్గవ్యాప్తంగా వైసీపీని వీడి.. టీడీపీలో చేరుతున్న వారిక సంఖ్య అంతకంతకు పెరుగుతున్న సంగతి తెలిసిందే.కొవ్వూరులో వైసీపీని వీడిన 200 మంది నేతలు..తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరులో కూడా వైసీపీకి



భారీ షాక్ తగిలింది. దాదాపు 200 మంది వైసీపీ నేతలు.. ఆ పార్టీని వీడారు. వారంతా తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీలో నాయకత్వ లోపం వల్లే తామంతా టీడీపీలో చేరినట్లు పార్టీ కండువా కప్పుకున్న నేతలంతా వివరించారు.అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పీఠానికి దూరమైన తర్వాత వైసీపీని ఒక్కొక్కరుగా వీడుతున్న సంగతి తెలిసిందే. కానీ ఇటీవల కాలంలో ఆ సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. అటు అనంతపురం నుంచి ఇటు శ్రీకాకుళం జిల్లా వరకు ఇదే పరిస్థితి నెలకొంది. విజయనగరం జిల్లాలో జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు అలియాస్ చిన్న శ్రీనుతోపాటు ఆయన కుటుంబ సభ్యులు వైసీపీని వీడి.. టీడీపీలో చేరారు.జిల్లాలోని ఆయన అనుచరులు జడ్పీటీసీ సభ్యులు కూడా వైసీపీకి గుడ్ బై చెప్పి టీడీపీ కండువా కప్పుకున్నారు. దీంతో జిల్లాలోని వైసీపీ బలహీన పడిందంటూ ఇప్పటికే ఓ ప్రచారం సాగుతోంది. అలాగే పలు జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో పరిస్థితి కూడా దాదాపుగా ఇలాగే ఉంది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగే సమయానికి వైసీపీ పూర్తిగా ఖాళీ అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయనే ఓ చర్చనగరం జిల్లాలో జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస కూడా సాగుతోంది.నెల్లూరులో అదే తీరు..నెల్లూరు జిల్లాలోని కావలి, సర్వేపల్లి నియోజకవర్గాల్లో వైసీపీ నుంచి భారీ సంఖ్యలో నేతలు, కార్యకర్తలు టీడీపీలో చేరుతున్నారు. వారికి స్థానిక ఎమ్మెల్యేలు కావ్య కృష్ణారెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కుండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేటలోని వైసీపీ నేత పాశం రవీంద్రబాబుతో సహా 20 కుటుంబాలు టీడీపీ చేంాయి. అలాగే వరకవిపూడికి చెందిన 180 కుటు ంబాలు టీడీపీ కండువా కప్పుకున్నాయి. అరుంధతీ కాలనీ మొత్తం టీడీపీలో చేరింది.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..